హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్ జీరియా కు చెందిన ఈ చిన్న జమాఅత్ తమ ఆపద కాలములో ఎంతో స్థిరత్వముతో యున్నది. వారి భావములు ఈ రెండు ఉత్తరములతో స్పష్టమగుచున్నవి. అల్‌జీరియా అహ్మదీయులలో కొందరు తప్ప మిగతా వారు వర్తమాన ఖలీఫాను చూడను కూడ చూడలేదు. కాని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలములో వారి సమీపులకు మనశ్శాంతి కలిగించినట్లు విశ్వాసములో సంపూర్ణులు అయినందున మనశ్శాంతి కలిగించుచున్నాడు. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో వారి తరువాత ద్వితీయ శక్తి అనగా ఖిలాఫత్ ద్వారా వారి కార్యమును అల్లాహ్ తఆలా వారి ద్వారా పూర్తి చేయునని వాగ్దానము చేసినందుకే ఇదంతా జరుగుచున్నది. ఇస్లాంనకు మరల విజయము అందించును. నమ్మే వారి మనశ్శాంతికి కూడ కారణమగును. తాను ఈ ప్రపంచమును వీడిన తరువాత ఖిలాఫత్ ద్వారా జమాఅత్ ప్రగతి చెందుట కొనసాగునని తెలుపుచు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిరి.

ఓ చిరంజీవులారా! వ్యతిరేకుల రెండు సంతోషములను విచ్ఛిన్నం చేయుటకు రెండు సాం(ప్రదాయములను ప్రదర్శించుట ఆది నుండి అల్లాహ్ తఆలా సాం(ప్రదాయము. ఇప్పుడు తన ప్రాచీన సాం(ప్రదాయమును వీడుట అసాధ్యము. నేను మీ ముందు చెప్పిన ఈ విషయము వలన మీరు బాధపడకుము. మీ హృదయములు బాధపడకూడదు. ఎందుకనగా ద్వితీయ సాం(ప్రదాయమును చూచుట మీ కొరకు అనివార్యము. దాని రాక మీ కొరకు శ్రేయస్కరం. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను పోనంత వరకు ఆ ద్వితీయ సాం(ప్రదాయము రాలేదు. నేను వెళ్ళిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాం(ప్రదాయమును పంపును. అల్లాహ్ తఆలా బరాహీనె అహ్మదియ్యలో వాగ్దానము చేసిన విధముగా అది సదా మీతో యుండును. ఆ వాగ్దానము నా గురించి కాదు మీ గురించి గలదు. నీ అనుచరులతో కూడిన ఈ జమాఅత్‌నకు ఇతరులపై ప్రళయ దినము వరకు నేను విజయము నొసంగెదను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కష్టములు కూడ వచ్చును, ఆపదలు కూడ సంభవించును కాని తుది విజయము ఇన్ షాఅల్లాహ్ అహ్మదియ్య జమాఅత్‌నకు లభించును. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థయే నిజమైన వ్యవస్థ. సమస్త అభివృద్ధి, ప్రపంచ శాంతి, రక్షణ దానితోనే ముడిపడి యున్నది. ఈ వ్యవస్థ ద్వారనే ఇస్లాం గొప్పతనము, విజయము ప్రపంచమంతటా నిరూపితమగును.

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పరమపదించిన తరువాత జమాఅత్‌కు ఇబ్బంది ఏర్పడెను కాని అల్లాహ్ తఆలా హ(జత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ద్వారా జమాఅత్‌ను సత్వరమే రక్షించెను. చాలా కఠిన పరిస్థితులు ఏర్పడెను. తుదకు ఖిలాఫత్ విజయము సాధించెను. ప్రగతి లభించెను.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ చౌధ్రి హమీద్ అహ్మద్ గారు తండ్రి గౌ॥ చౌధ్రి ముహమ్మద్ సులెమాన్ అఖ్తర్ ఆఫ్ ఇంగ్లాండ్ గారి అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. వారు 42 సం॥ల వయసులో 20 మే 2017 తేదీన మృతి చెందిరి. اناللہ وانا الیہ راجعون۔

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

............................................................

............................................................

............................................................